సంపుటి - 6 మార్చి - 2023 సంచిక - 7

# జీవస్వరం

ఆధ్యాత్మిక మాస పత్రిక


తండ్రి గారి సందేశం.............................................3

పశ్చాత్తాపం ...................................................6

విశ్వాసి జీవిత సాక్ష్యం ............................................8

పునీత కొలెట్టెయమ్మ .............................................10

బైబిల్ దర్శనం.................................................12

శుభవచనం బైబిల్ క్విజ్......................................15

ఇంద్రధనుస్సు.................................................17

ఏంజెల్స్ కార్నర్...............................................18

యువ స్పందన ................................................19

బైబిల్ దృశ్యమాలిక.............................................21

శుభవచనం బైబిల్ క్విజ్ జవాబులు...........................23















**ముద్రణానుమతి**

**బిషప్ ప్రిన్స్ అంతోని గారు**

**ఆదిలాబాద్ గురుపీఠ మేత్రాణులు**

**సంపాదక వర్గం**

ఫాదర్ సిజో
ఫాదర్ ఎబిన్
Mr. M. సత్యం
సిస్టర్ క్రిస్టీన CMC
Mrs. K. శ్రీలత
Mr. J. లూర్దు స్వామి



**జీవస్వరం**
**బిషప్స్ హౌస్**
మంచిర్యాల- 504 208
మంచిర్యాల జిల్లా
తెలంగాణ

**Cell: 09398764408**

**Email ID - jeevaswarammagazineadb@gmail.com**

**Jeevaswaram**
**Bishop's House**
Mancherial - 504 208
Mancherial Dist
Telangana State

“మీరు హృదయపరివర్తన చెంది, దేవునివైపు
మరలిన యెడల, ఆయన మీ పాపములను
తుడిచివేయును. అప్పుడు ప్రభువు సమక్షము నుండి
ఆధ్యాత్మికమగు విశ్రాంతి కాలములు వచ్చునట్లు, మీ
కొరకు నియమింపబడిన క్రీస్తు అనబడు యేసును
ఆయన మీకు పంపును” (అ.కా. 3,19–20).





# తండ్రి గారి సందేశం....

## తపస్సు కాలం - నూతన జీవితానికి నాంది

**క్రీస్తు నాథుని యందు ప్రియ సహోదరీ సహోదరులారా!**

పాపులమైన మన కొరకు యేసు ప్రభువు అనుభవించిన శ్రమలు మరియు మరణమును తపస్సు కాలములో మనము స్మరించుకుంటున్నాము. తపస్సు కాలమును ప్రార్థన, ఉపవాసం, పశ్చాత్తాపము మరియు దానధర్మాలతో మనము ఆచరిస్తున్నాము. కాబట్టి, సిలువ మరణం, మరియు సరియైన ఉపవాసం గురించి మనము ధ్యానిద్దాం.

**1. సిలువ మరణం దేవునికి మనపై ఉన్న ప్రేమకు రుజువు**

తపస్సు కాలములో మనము ప్రత్యేకముగా సిలువ మరణమును ధ్యానిస్తున్నాము. యేసు ప్రభుని సిలువ బలి ద్వారా ఆయనకు మన పట్ల ఉన్న ప్రేమకు గుర్తుగా ఎల్లప్పుడు నిలిచిపోయింది. అందుకే పౌలుగారు కొరింతీయులకు వ్రాసిన మొదటి లేఖలో ప్రేమ సహనము కలది (1 కొరింతీ 13,4) అని వ్రాసాడు. యేసు ప్రభువు తన సిలువ బలి ద్వారా నిజమైన ప్రేమ ఏమిటో లోకానికి చూపించాడు. ఎందుకంటే, "తన స్నేహితుల కొరకు తన ప్రాణమును ధారపోయు వాని కంటే ఎక్కువ ప్రేమ కలవాడు ఎవడును లేడు" (యోహాను 15,13) అని యేసు ప్రభువే స్వయంగా చెప్పాడు. త్యాగం లేకుండా ప్రేమ ఉండదు అని సిలువ మనకు గుర్తు చేస్తుంది. "దేవుడు ఈ లోకమును ఎంతో ప్రేమించి, తన ఏకైక కుమారుని ప్రసాదించెను" (యోహాను 3,16). ఇది దేవుని అపరిమిత ప్రేమ. తన పోలికలో సృజించినటువంటి మానవులందరిని (ఆది 1,27) సిలువ మరణం ద్వారా పాపపు బానిసత్వము నుండి రక్షించి నిత్యజీవమును ప్రసాదించడానికి దేవుడు తన ఏకైక కుమారుని ఈ లోకానికి పంపాడు.

యేసు ప్రభువు సిలువలో మరణించాలన్నది దేవుని ప్రణాళిక. ఎందుకంటే "రక్తము చిందింపకయే పాపక్షమాపణ లభింపదు" (హెబ్రీ 9,22). మనము పాపాత్ములమై ఉన్నప్పుడే క్రీస్తు మన కొరకై మరణించి, దేవుడు మనపై తనకు ఉన్న ప్రేమను చూపించాడు (రోమీ 5,8) అని మనము పవిత్ర గ్రంథములో చదువుతున్నాము. మన కొరకు దేవుడు తన ఏకైక కుమారుని ఈ లోకానికి పంపడం, ఆ కుమారుని సిలువ మరణం ద్వారా మనము పవిత్ర పరచబడడం, మన యోగ్యతవలనో, గొప్పతనము వలనో జరిగేది కాదు. మనము పాపము వలన దూరమైనప్పటికీ దేవునికి మనపై గల ప్రేమ అపారమైనది. అందుకే సిలువ, ప్రేమకు గుర్తుగా మారిపోయింది. ఈ ప్రేమయే మనలను ముందుకు నడిపిస్తుంది. ఈ తపస్సు కాలములో ప్రత్యేకముగా "నేను మిమ్ము ప్రేమించినట్లే,

మీరును ఒకరిని ఒకరు ప్రేమింపుడు" (యోహాను 13,34) అనే ప్రభు వాక్కులను స్మరించుకుందాం. ఈ నిస్వార్థమైనటువంటి ప్రేమయే మనలను ఉపవాసము ఉండడానికి, ప్రార్థన మరియు దానధర్మాలు చేయడానికి ప్రేరేపిస్తుంది.

**2. దేవుని ప్రేమను ప్రకటించే సరియైన ఉపవాసం**

తపస్సు కాలము మనము ప్రత్యేకముగా ఉపవాసము ఆచరించే రోజులు అని మనకందరికి తెలుసు. కాని సరియైన ఉపవాసం ఏ విధముగా ఆచరించాలి అని యోషయా గ్రంథం 58,1-10లో మనము చదువుతున్నాము. యెషయా ప్రవక్త ద్వారా మనము ఎలా ఉపవాసం ఉండాలని (యెషయా 58,1-5) మరియు దేవుడు ఇష్టపడు ఉపవాసం ఏమిటని (యెషయా 58,6-10) ఈ వాక్య భాగం ద్వారా దేవుడు మనకు నేర్పిస్తున్నాడు.

ఆకలిగొనిన వారికి భోజనము పెట్టాలి (58,10) బాధితులను ఆదుకోవాలి, అన్యాయపు బంధములను విప్పి, పీడితులను ఎట్టి బాధలకు గురికాకుండా విడిపించాలి (58,6) అని దేవుడు గుర్తు చేస్తున్నాడు. భోజనము లేని వారికి ఆహారము, ఇల్లు లేని వారికి ఆశ్రయము, బట్టలు లేని వారికి దుస్తులను ఇవ్వడము మరియు ఇతరులకు సహాయం నిరాకరింపకుండా ఉండుటమే (58,7) సరియైన ఉపవాసం. అప్పుడు మనము చేసే ఉపవాసానికి, తీసుకునే దీక్షలకు సరియైన అర్థం ఉంటుంది.

మనం గమనించవలసిన విషయం ఏమిటంటే, తపస్సు కాలంలో మనం ప్రత్యేకంగా పాటించేవన్ని కేవలం తపస్సు కాలానికి చెందినవి మాత్రం కావు. యేసు ప్రభు మరణ పునరుత్థానములను ధ్యానించడం, ఉపవాసం ఉండటం, దాన ధర్మాలు చేయటం, జీవిత నూత్నీకరణ జీవితాంతం పాటించాలి. దేవునితో మరియు మానవులతో సఖ్యపడి జీవించడం, మారు మనస్సు కలిగి ఉండడం, క్రైస్తవులకు తగిన వ్యత్యస్తమైన జీవిత విధానం, ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడం కేవలం కొన్ని రోజులకు పరిమితం చేసి అంతటితో అంతా అయిపోయింది అనుకోవడం క్రైస్తవ జీవిత విధానం కానే కాదు. తపస్సు కాలం జీవిత నూత్నీకరణను ఆరంభించడానికి మనకు ఒక అవకాశాన్ని అందిస్తుంది. ఇకనైనా మనము మారుతామని, తనతో ఇతర మానవులతో సఖ్యపడి జీవించడానికి దేవుడిచ్చిన అవకాశమే ఈ తపస్సుకాలం. ఆధ్యాత్మికతలో ఎదగడానికి తపస్సు కాలం ఒక మంచి అవకాశం. నూతనమైన జీవితానికి ఈ తపస్సు కాలం నాంది పలకాలి. తపస్సు కాలాన్ని అంతం అని భావించకుండా నూతన జీవితానికి ఆరంభం అని భావించి ముందుకు సాగాలి. జీవిత సమస్యలతో, కుటుంబ సమస్యలతో, పనులతో, వేడుకలతో వడివడిగా గురి లేకుండా సాగిపోతున్న జీవితాన్ని కొంచం ఆపి, జీవిత లక్ష్యం గురించి ధ్యానించి, దేవునితో, ఇతరులతో ఉన్న బంధాలను మెరుగుపరుచుకుని, దేవుని శక్తిని పొందుకొని ముందుకు సాగడానికి తపస్సు కాలం తోడ్పడుతుంది. నిజమైన మారు మనస్సు, పశ్చాతాపం లేకుండా ఇతరులకు చూపించటానికి మాత్రం చేసి ఉపవాసం, ప్రార్థన, దీక్షలు మనకు ఏ మాత్రం క్షేమాభివృద్ధిని కలిగించవు.

కాబట్టి ప్రియులారా ఈ తపస్సుకాలములో మనం మన పొరుగువారికి నిస్వార్థమైన సేవాభావముతో సహాయము చేద్దాం. ఒకవేళ మనము పేదవాళ్ళమని అనుకొని ఎలా ఇతరులకు సహాయము చేయగలమని అనుకోవచ్చు. కాని, అన్యారోగ్యంతో బాధపడుతున్న వారిని సందర్శించడము, ఇతరులను చిరునవ్వుతో పలకరించడము మరియు ఇతరుల కోసం ప్రార్ధన చేయడం కూడా పుణ్య కార్యమే అని మనము తెలుసుకోవాలి.

ఈ తపస్సుకాలములో దేవుని వచనం మీద ఆధారపడి, దేవుని వాక్యాన్ని చదువుతూ ధ్యానిస్తూ మరియు పాటించి, జీవించడానికి ప్రయత్నము చేద్దాం. దేవుడు ఇష్టపడుతున్న ఉపవాసముతో ఈ తపస్సు కాలము గడపడానికి ప్రయత్నము చేద్దాం.

దేవుడు మనలందరిని దీవించును గాక!

**జీవము గలిగిన సజీవ దేవుని జీవస్వరం**
**మనలనందరిని జీవింపజేయును గాక. ఆమెన్.**

క్రీస్తు నందు మీ తండ్రి
**బిషప్ ప్రిన్స్ అంతోని**
ఆదిలాబాద్ గురుపీఠ మేత్రాణులు

## తపస్సు కాల దీక్ష నియమాలు

**1.** ప్రత్యేక దుస్తులను (పవిత్రతకు గుర్తుగా వీలైనంతగా తెల్లని దుస్తులు), జపమాలను ధరించాలి.

**2.** ప్రతి రోజు విధిగా దివ్యపూజాబలిలో పాల్గొనాలి. ప్రతిరోజు తప్పనిసరిగా బైబిలు పఠించి, ధ్యానించాలి. ప్రతిరోజు తప్పనిసరిగా జపమాలను జపించాలి.

**3.** తరచుగా గాని, కనీసం **15** రోజులకు ఒక్కసారైనా గాని పాపసంకీర్తనము చేయాలి.

**4.** కీర్తనల గ్రంథమును వ్రాయాలి.

**5.** ఆదిలాబాద్ మేత్రాసనం ఎఫ్ఫాతా ధ్యాన కేంద్రంలో దీక్ష తీసుకున్న వారి కొరకు జరిగే ప్రార్థన కూటములో పాల్గొనాలి.

**6.** విచారణ గురువు ఆధ్వర్యంలోగాని, వారి అనుమతితో గాని తమ తమ సంఘములలో జరుగు అన్ని ప్రార్థన కార్యక్రమములలో పాల్గొనాలి.

**7.** ప్రతిరోజు ఒక పూటయినా ఉపవాసముండాలి. శాఖాహారము మాత్రమే భుజించాలి. చలన చిత్రములు టి.వి. తదితర వినోద కార్యక్రమములు చూడకుండా ఉంటే మంచిది.

**8.** సాధ్యమైనంతగా నేలపై చాప దుప్పటి దిండుతో నిద్రించాలి.

**9.** జూదము, ధూమపానము, మద్యపానము వదిలివేయాలి.

**10.** వీలైనంతగా ప్రతిరోజు రోగుల సందర్శన, పరామర్శ, వృద్ధులకు తోడ్పడుట, పేదలను, అనాథులను ఆదరించుట వంటి పుణ్యకార్యములు చేయాలి.

**11.** దీక్ష స్వీకరించిన సభ్యులు పరస్పరము "దేవునికి స్తోత్రములు" అని గాని లేక చేతులు జోడించి, అభివాదము చేయాలి.

**12.** దీక్ష విరమణ కొరకు పరిశుద్ధ శనివారము నాడు ఏదైనా పుణ్యక్షేత్రమును లేదా ధ్యానకేంద్రమును (లేదా విచారణ దేవాలయం) దర్శించి అచ్చట అందుబాటులో ఉన్న గురువు ద్వారా దీక్ష విరమించాలి.

**దీక్షాపరులారా! దయచేసి ఈ విధులన్ని**
**పాటించవలసినదిగా మనవి.**



# పశ్చాత్తాపం

1. "మిమ్ము అతని ఎదుట చాల పొగడియుంటిమి. మీరు నాకు ఆశాభంగము కలుగచేయలేదు. మీకు ఎప్పుడును సత్యమునే చెప్పితిమికదా! అట్లే తీతు ఎదుట మేము చేసిన పొగడ్తలు ఋజువైనవి" (2 కొరింతీ 7,14).

2. "మీరు హృదయపరివర్తన చెంది, దేవునివైపు మరలిన యెడల, ఆయన మీ పాపములను తుడిచివేయును. అప్పుడు ప్రభువు సమక్షము నుండి ఆధ్యాత్మికమగు విశ్రాంతి కాలములు వచ్చునట్లు, మీ కొరకు నియమింపబడిన క్రీస్తు అనబడు యేసును ఆయన మీకు పంపును" (అ.కా. 3,19-20).

3. "దేవుని యెదుట మన పాపములను ఒప్పుకొనినచో, ఆయన మన పాపములను క్షమించి, మన అవినీతి నుండి మనలను శుద్ధిచేసి, నీతిని చూకూర్చును; ఏలయన ఆయన విశ్వసనీయుడు, నీతిమంతుడు" (1 యోహాను 1,9).

4. "తన పాపములను కప్పిపెట్టుకొనువాడు బాగుపడడు ఆ పాపములను ఒప్పుకొని వానిని పరిత్యజించువాడు దేవుని దయ పొందును" (సామెతలు 28,13).

5. "నేను పాపులకు నీ మార్గమును తెలియజేయుదును. అప్పుడు నా నాలుక నీ నీతిని గూర్చి ఉత్సాహగానము చేయును" (కీర్తన 51,13).

6. "ప్రభువు దొరుకునప్పుడే ఆయనను వెదుకుడు. ఆయన చేరువలోనున్నప్పుడే ఆయనకు ప్రార్థన చేయుడు. దుర్మార్గులు తమ మార్గమును విడనాడుదురుగాక" (యెషయా 55,6-7).

7. "ఒకవేళ ప్రజలు నా పలుకుల ఆలించి తమ దుష్టమార్గము నుండి వైదొలగవచ్చును. అప్పుడు నేను నా మనసు మార్చుకొని వారి దుష్కార్యములకు గాను వారిని వినాశనమునకు గురిచేయను" (యిర్మీయా 26,3).

8. "మీ బట్టలు చించుకొనుటచాలదు. మీ గుండెలను వ్రయ్యలు చేసికొనుడు. మీరు ప్రభువు చెంతకు తిరిగిరండు. ఆయన కరుణామయుడు, దయాపరుడు సులభముగా కోపపడువాడుకాడు అనంతమైన ప్రేమకలవాడు తాను నిశ్చయించుకొన్నట్లు శిక్షింపక మన్నించి వదలివేయువాడు" (యోవేలు 2,13).

9. "దేవుడు ఆ ప్రజలు చేసిన కార్యములు చూచెను. వారు తమ దుష్కార్యములను విడనాడిరని తెలిసికొనెను. వారిమీద జాలిచెంది పూర్వము తాను నుడివినట్లు వారిని శిక్షింపడయ్యెను" (యోనా 3,10).

10. "ఇపుడు నేను మీతో చెప్పునదేమనగా మీరు నా వైపు మల్లుడు, నేను మీవైపు తిరుగుదును" (జెకర్యా 1,3).

11. "మీరిక హృదయ పరివర్తనమునకు తగిన పనులు చేయుడు" (మత్తయి 3,8).

12."హృదయ పరివర్తనము చెందుడు. పరలోక రాజ్యము సమీపించియున్నది. అని యేసు అప్పటి నుండి జనులకు బోధింపనారంభించెను" (మత్తయి 4,17).

13. "మీరు హృదయ పరివర్తనచెంది, దేవునివైపు మరలిన యెడల, ఆయన మీ పాపములను తుడిచివేయును. అప్పుడు ప్రభువు సమక్షమునుండి ఆధ్యాత్మికమగు విశ్రాంతి కాలములు వచ్చునట్లు, మీ కొరకు నియమింపబడిన క్రీస్తు అనబడు యేసును ఆయన మీకు పంపును" (అ.కా. 3,19).

14. "మానవులు అజ్ఞానులుగా ఉన్న కాలములో దేవుడు వారిని గూర్చి పట్టించుకొనలేదు. కాని ఇప్పుడు ఎల్లెడల ప్రజలందరును హృదయపరివర్తన చెందవలెనని ఆజ్ఞాపించుచున్నాడు" (అ.కా. 17,30).

15. "మొదట దమస్కులోనివారికి, యెరూషలేములోని వారికి, తరువాత యూదయా దేశమునందంతటను ఉన్నవారికి, అన్యులకు, వారి పాపముల నిమిత్తమై పశ్చాత్తాపపడి దానికి తగినట్టి క్రియలను చేయుచు, దేవుని వైపునకు మరలవలెనని బోధించితిని" (అ.కా. 26,20).

16. "హృదయపరివర్తనము లేని తొంబది తొమ్మిది మంది నీతిమంతులకంటె, హృదయపరివర్తనము పొందు ఒక పాపాత్ముని విషయమై పరలోకమున ఎక్కువ ఆనందము ఉండునని నేను మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" (లూకా 15,7).

17. "హృదయ పరివర్తనము చెందనిచో మీరు అందరును అట్లే నాశనమగుదుని మీతో చెప్పుచున్నాను" (లూకా 13,3)

**"మీరిక హృదయ పరివర్తనమునకు తగిన పనులు చేయుడు"**

**(మత్తయి 3,8).**



# విశ్వాసి జీవిత సాక్ష్యం

**గత సంచిక తరువాయి భాగం**

పేతురు కంటే ముందే మరణించినవాడు పౌలు. అతను కూడ తన చిట్టచివరి పత్రిక రాశాడు. ఎవరికో తెలుసా? తను అత్యధికంగా ప్రేమించిన తన తిమోతీ అనే తన కుమారుడికి, కుమారుడంటే సువార్త ద్వారా కన్నటువంటి ఆత్మీయ కుమారుడు. ఆ ఆత్మీయ కుమారుడికి చిట్ట చివరి పత్రిక రాశాడు అపోస్తులుడైన పౌలు. పత్రిక రాస్తై మీరు జాగ్రత్తగా చూడగలిగితే 2వ తిమోతీ 1:16-17 తను సంకెళ్ళతో బంధింపబడి ఉన్నందుకు సిగ్గుపడటం లేదు. "నేను అరెస్ట్ అయ్యానని, నేను ఖైధినని అతడు సిగ్గుపడలేదు". రెండవ అధ్యాయం 9వ వచనం కూడా చూడవచ్చు. సంకెళ్ళతో బంధింపబడి నేరస్థులుంటారు. ఏ నేరస్థులు? హత్యలు, అత్యాచారాలు, ఘరానా దోపిడి దొంగలు. ఇక్కడ పౌలు ఏమంటున్నాడో తెలుసా? "నేను నేరస్థుడైయున్నట్లు", (అంటే తన చుట్టూ ఉన్న నేరస్థులతో పాటు) సువార్త కొరకు సంకెళ్ళతో బంధింపబడి శ్రమపడుతున్నాను". నా నిమిత్తము మీరు సకల జనుల చేత ద్వేషింప బడుదురు. నేను ఎలా అయితే హింసింపబడ్డానో, నన్ను హింసించిన ఈ లోకం మిమ్మల్ని కూడా హింసిస్తుంది. నేను అనుభవించిన శ్రమలు మీరు అనుభవిస్తారు. సాక్షాత్తు మన ప్రభువు చెప్పింది. అందుకే పౌలు అంటాడు, కొదువైన ఆ శ్రమలను నేను అనుభవిస్తున్నాను, దినదినము చనిపోవుచున్నాను. దెబ్బలు, బాధలు, ఉపవాసాలు, జాగరణ, ఆవేదనలు,

సిందలు, "అయినా నా ప్రభువు కొరకు చనిపోవడానికి సిద్ధంగా ఉన్నాను" అంటున్నాడు పౌలు. "నా కోసం ఎందుకు ఏడుస్తున్నారు? నా కోసం ప్రాణమిచ్చిన ఆ ప్రభువు కోసం నా ప్రాణమిచ్చిన ఆ ఋణం తీరదు; అలాంటి గొప్ప సాక్ష్యం కలిగి ఉండటానికి నేను చనిపోవడానికి కూడ సిద్ధంగా ఉన్నాను. అన్న వ్యక్తి పౌలు "మీరు ఏడ్చినా గుండెను బ్రద్ధలు చేసేదరేల?" అని ఆ రోజే సంఘం ఎదుట గొప్ప సాక్ష్యమిచ్చిన హతసాక్షి పౌలు. నా ప్రియ స్నేహితులారా! ఎంత గొప్ప సాక్ష్యమండి. ప్రభువు అనుమతిస్తే ఎవ్వరొచ్చినా అది ఆగదు. అది నీ విశ్వాస జీవితానికి పరీక్ష అయితే, ఆ పరీక్షతో గెలవడానికి కత్తికి ఎదురెల్లి పోయేదే నిజమైన విశ్వాసం. అలాంటి నిజమైన విశ్వాసం ఇదిగో పౌలులో కనబడుతుంది. ''ఇదిగో సంకెళ్ళతో బంధింపబడి శ్రమపడుతున్నాను" ఇలాంటి క్రైస్తవ్యాన్ని ఈ రోజుల్లో చూడగలరా? ఇందులో కొంతైనా మనలో ఉందా? నిత్య జీవితం కొరకు సిద్ధపడిన విశ్వాసుల చరిత్ర ఇది భూమి మీద ఉన్న వాటి కోసం వెతకలేదు వాళ్ళు. "అప్పుల బాధలు, కుటుంబ సమస్యలు రోగాలు, కోర్టు కేసులు, కీళ్ళ నొప్పులు ఇలాంటి సమస్యలుంటే యేసు ప్రభువును నమ్ముకోండి. అని ఈనాటి బోధకులవలె వారు చెప్పలేదు. ఆనాటి వాళ్ళ జీవితాలెక్కడ? ఈనాటి వారి బ్రతుకులెక్కడ? నిజాన్ని నమ్మండి. నా ప్రియ స్నేహితులారా! మోసపోయే వాళ్ళు ఉన్నంత కాలం మోసం చేసేవాళ్ళు ఉంటారు. 4వ అధ్యాయంలో అదే తిమోతికి వ్రాస్తు (5వ వాక్యం) ''నా కుమారుడా, నీవు అన్ని విషయములలో మితముగా నుండు. శ్రమపడు సువార్తికుని పనిచేయ్! నీ పరిచర్య మధ్యలో ఆపవద్దు". ఎందుకంటే పౌలు తిమోతీ మీద చాలా ఆశలు పెట్టుకున్నాడు.

"నిన్ను చూస్తానన్న ఆశ ఉంది కాని నిన్ను చూస్తానో లేదో నాకు తెలియదు. నేను పోయే గడియ సమీపించినది. చావుకైనా ఎదురెల్లు కాని సువార్త పరిచర్య ఆపవద్దు. శ్రమలనైన అనుభవించు కాని సువార్త పని మానవద్దు. ఎందుకంటే అదే కదా మన జీవిత సాక్ష్యం". దేవుని కొరకు సత్క్రియలు చేయాలి అంటే మనం బ్రతకాలి. రాబోవు తరాలు మన నుండి ఎన్నో పాఠాలు నేర్చుకోవాలి. నా ప్రియ స్నేహితులారా! విపరీతమైన పరిస్థితులు ఉన్నప్పుడు తమను తాము సువార్త కోసం సమర్పించుకున్నారు. సుఖంగా ఉన్నప్పుడు సువార్త చేయకపోతే మన క్రైస్తవ్యం ఎందుకు? సుఖంగా ఉన్నప్పుడు దేవుని కోసం బ్రతకకపోతే ఎంత నీచులమై పోతాం. వాళ్ల కష్టమెక్కడ, మన కష్టమెక్కడ? అప్పటి వాళ్ళకున్న పరిస్థితులేంటి, ఇప్పటి మన పరిస్థిలులేంటి? ఒక విషయం గమనించండి. ''జీవస్వరం'' కూటాల లాగా బహిరంగంగా కూటాలు జరుపుకునే రోజులు కావు.

**(ఇంకా ఉంది)**

లూర్ధుస్వామి,
బెల్లంపల్లి




# పునీత కొలెట్టెయమ్మ

## ఫ్రెంచి ఫ్రాన్సిస్కన్ మఠవాసిని, పేదక్లారెస్ మఠసంస్కర్త

## (క్రీ॥శ॥ 1381 – 1447)

పునీత కొలెట్టెయమ్మ గారి జీవితానికి చిహ్నంగా మత సంబంధమైన కళాకారులు గొర్రెపిల్ల మరియు పక్షుల బొమ్మల్ని గీసి ప్రదర్శిస్తుంటారు. ఆయమ్మ పవిత్రత నిరాడంబరతకు గుర్తుగా ఇలా చూపెట్టబడుతున్నాయి. వీరు తమ యొక్క జ్ఞానతండ్రి గారైన పునీత ఫ్రాన్సిస్ అస్సిస్సి గారి వలె జంతు జాలాన్ని ప్రేమించేవారు. ముఖ్యంగా ఎదురించలేని సాధుత్వంగల జంతువులను లాలించేవారు. కొలెట్టెయమ్మ గారి యెడ గొర్రెపిల్లలు, పావురాళ్లు ఎంతో ప్రేమ కనబరచేవి. ఈ పునీతురాలిని చుట్టుముట్టి తిరుగాడు తుండేవి. సిగ్గుపడుతూ చిన్న శబ్దానికి కూడ తుర్రున ఎగిరిపోయే బుర్రుపిట్టలు కూడా వారి భుజాల మీద వ్రాలేవి. చేతులపైకి జారి, వ్రేళ్లను చర్మాన్ని మృదువుగా కొరుకుతూ తమ అవ్యాజాను రాగాన్ని చాటేవి. చిన్నారి పిల్లల యెడ కూడ కొలెట్టె గారు ఎంతో ఆదరణ ప్రేమ చూపేవారు. వారితో కలసి ఆడుతూ పాడుతూ పిమ్మట వారిని కూర్చోబెట్టి ప్రార్థనలు నేర్పిస్తూ దేవునికి స్తుతులర్పించే వారు. నిర్మల హృదయులైన చిన్నారులను క్రీస్తు ప్రభువు ప్రేమించి అట్టివారిదే మోక్షరాజ్యం అనిన మాటలను గుర్తుచేసుకునేవారు. క్రీస్తు నామమున ఆ పిల్లలను దీవిస్తుండేవారు.

పునీత కొలెట్టె గారు ఫ్రాన్సు దేశంలోని 'పికార్డి' అనే ఊళ్లో ఒక భక్తిగల క్రైస్తవ వ్యవసాయ కుటుంబంలో క్రీ॥శ॥ 1381లో జన్మించారు. వీరు జన్మించినప్పుడు వీరి తల్లి గారి వయస్సు అరవై సంవత్సరాలు. పాపను అల్లారుముద్దుగా, దేవుని విశ్వాసంలో పెంచారు. కొలెట్టె గారికి పదకొండు సంవత్సరాలు రాగానే వారికి మత విషయాలపట్ల ఆసక్తి పెంచుకుంటూ వచ్చారు. వారు తమ బాల్యంలోనే తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా మిగిలారు. వారు అందరి పిల్లలవలె కాక ఎంతో మంది పునీతుల మార్గాన్ని చేపట్టారు. ఎక్కువ సమయాన్ని క్రీస్తు శ్రమలను ధ్యానిస్తూ, ఏకాంతమును, ప్రార్థనా జీవితాన్ని గడిపారు. ప్రతి శుక్రవారం సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు క్రీస్తు శ్రమలను ధ్యానిస్తూ అన్నపానీయాలు ముట్టక కటిక ఉపవాసం ఆచరించారు.

కొలెట్టె గారు తన చిన్నతనంలోనే శిథిలా వస్థలో ఉన్న ఒక బెనెడిక్టుల మఠాశ్రమానికి మరామ్మత్తులు చేయించి వివిధ మతసంబంధ కార్యక్రమాల్లో సహాయపడుతూ ఉండేవారు. యవ్వనవతిగా వర్ధిల్లిన పిమ్మట ఆ యమ్మ “బిగైన్” మఠకన్యలు జీవిస్తున్నట్లుగా పాక్షిక సన్యాసిని జీవితాన్ని కొనసాగించడానికి నడుంకట్టారు. అతినిరాడంబర జీవితాన్ని కొనసాగించాలన్న తపనతో పేద క్లేర్స్, బెనడిక్టు సభలలో సేవలందించారు. చివరిగా వారు తమ ఆధ్యాత్మిక సలహాదారుని మాట ప్రకారం ‘కోర్బి’ పట్టణంలో నెలకొన్న మేరీమాత దేవాలయం ప్రక్కన ఏకాంత వాసాన్ని ఏర్పాటు చేసుకున్నారు. వారు ఎంతో దీక్షతో ప్రార్థనలు, ఉపవాసాలున్నను మఠ జీవితానికి తాను తగనేమోనని భావించేవారు. అక్కడి ‘కోర్బి’ పట్టణంలోని కాన్వెంటుకు అనుబంధంగా పునీత ఫ్రాన్సీస్ అస్సిస్సి వారి మూడవ సభలో చేరి తత్‌సంబంధిత ఉడుపులనే ధరించారు.

తరచు కొలెట్టెయమ్మ గారికి స్వప్న సంబంధమైన దర్శనాలు కలిగేవి. ఒక దర్శనంలో వారు తమ జ్ఞానతండ్రిగా భావించే ఫ్రాన్సీస్ అస్సిస్సి వారు కనబడి పునీత క్లేర్స్ వారి సభలోని తొలి నిబంధన పేదరికం పాటించుటను తిరిగి పునరుద్ధరించ వలసిందిగా ప్రయత్నింప కోరారు. తానంత పని చేయడానికి తగననుకొని మిన్నకుండిపోగా మూడు దినాలు వారి కను దృష్టి మందగించి అంధులయ్యారు. ఆ మరుసటి మూడు దినాలు నోటిమాట కూడ పడిపోయి మూగగా మారారు. అప్పుడు వారికర్థమైంది. దర్శనంలో పునీత ఫ్రాన్సీసు గారు తెల్పిన విషయాన్ని అశ్రద్ధ చేసినందుకు ఇలా జరిగిందని. వెంటనే వారు తగుచర్యలుగైకొని పునీత క్లారగారి సభలో తగు మార్పులకు ప్రయత్నించారు. అనంతరం కొంతకాలానికి 13వ బెనడిక్ట్ జగద్గురువులు కొలెట్టెయమ్మ గారికి పేద క్లేర్స్ మఠానికి అధిపతిగా వారిని నియమించారు. వారు ఇచ్చిన సందేశానుసారం ఆ మఠంలో ఉన్న భేదాభిప్రాయాల్ని తొలగించి, మఠాన్ని సంస్కరించి సమర్థవంతంగా పనిచేసేట్లు పర్యవేక్షించారు.

వారు మఠాధిపతినిగా బాధ్యతలు స్వీకరించాక అనేక కాన్వెంటులు వెలిశాయి. వారు మరణించేనాటికి 17 క్రొత్తమఠాలు 14 సన్యాసుల ఆశ్రమాలు నెలకొన్నాయి. ఇందులో జీవించే వారు పూర్తిగా ఏకాంతంగా ఉంటూ ఉపవాసాలు పాటిస్తూ, మాంసాహారము స్వీకరించేవారు కాదు. ఈ మఠాలలో ఉండే సభ్యులకు ఎలాంటి స్వంత ఆస్తులు ఉండేవి కావు. పునీత కొలెట్టెయమ్మ గారు జీవించిన కాలంలో ఉన్న పునీత జోన్ ఆఫ్ ఆర్క్, పునీత జాన్ కాపిస్ట్రాన్, పునీత విన్సెంట్ ఫెర్రర్ గార్లతో వారికి బాగా పరిచయాలున్నాయి.

కొలెట్టెయమ్మ గారు తమ 67వ ఏట క్రీ॥శ॥ 1447లో ఫ్లెండర్స్ పట్టణంలోని కాన్వెంటులో స్వర్గస్తులయ్యారు. వీరినే నికోల్టమ్మ అని కూడా అంటారు.

**ధ్యానాంశం :**

శాశ్వత స్వర్గరాజ్యానికి దారిచూపే సత్యమార్గం ఏదైనా ఉన్నట్లైతే, తప్ప కుండా ఓర్పుగా భరించే శ్రమ అయి ఉండాలి (పునీత కొలెట్టె)

# మార్కు సువార్త ధ్యానములు



గత సంచిక తరువాయి భాగం

**5.2 యోహాను శిరచ్ఛేధము 6:14-29**

ప్రవక్తగా, తన విధిని విశ్వాసపాత్రముగ నిర్వర్తించి నందుకు బప్తిస్మ యోహాను శిరచ్ఛేధనము గావింపబడుటకు మార్కు వివరిస్తున్నాడు. హేరోదు రాజైనప్పటికి, అతడు తన సహోదరుని భార్యయైన హేరోదియాను వివాహమాడుటకు యోహాను ఖండించాడు. దానికి ప్రతిఫలంగా చెరసాలలో బంధింపబడినాడు. హేరోదు పుట్టినరోజు సందర్భముగా నాట్యమాడిన హేరోదియా కుమార్తెకు తాను ఇచ్చిన మాటకు కట్టుబడి యోహానును శిరచ్ఛేదం గావించ ఆజ్ఞ ఇచ్చాడు. వ్యసనాలకులోను కాబడిన వ్యక్తి విచక్షణా జ్ఞానమును కోల్పోయి ఎంతటి ఘాతుకానికైనా దిగజారుతాడని ఈ హేరోదు రాజు నిరూపించాడు. దీనిని నేటికిని మన సమాజంలో చూడగలము.

యోహాను ప్రవక్తగా దేవునికి విశ్వాస పాత్రముగ జీవించుటలో ప్రాణత్యాగమునకు సైతం సిద్ధపడ్డాడు. ఇది ప్రతి విశ్వాసి గమనించవలసిన విషయం. గమనించి దైవరాజ్యపాలనలో త్యాగాలకు సిద్ధమవ్వాలి. బప్తిస్మ యోహాను మరణం యేసు మరణమును సూచిస్తుంది. ప్రభువు మార్గమును సిద్ధం చేయుటకు ముందుగా పంపబడిన యోహాను, తన మరణం ద్వారా కూడా ప్రభువు శ్రమల మరణమును ముందుగానే సూచించాడు.

**5.3 ఐదువేలమందికి ఆహారం 6:30-44**

యేసు, శిష్యులు అలసి విశ్రాంతి కోసం ఏకాంత స్థలమునకు వెళ్ళినను, ప్రజలు వారిని వెంబడించారు. అందుకు యేసు విసుగుకొనక,

కాపరిలేని గొఱ్ఱెలవలెనున్న ఆ జనసమూహమును చూసి ఆయన కనికరం చెందాడు. తన బోధ ద్వారా వారి ఆ జన సమూహమును చూసి ఆయన కనికరం చెందాడు. తన బోధ ద్వారా వారి ఆధ్యాత్మిక ఆకలి తీర్చాడు. అద్భుతం చేసి ఐదురొట్టెలు, రెండు చేపలు ఐదువేల మందికి పంచి ఆకలి తీర్చాడు. అద్భుతం చేసి ఐదు రొట్టెలు, రెండు చేపలు ఐదువేల మందికి పంచి ఆకలి తీర్చాడు. దీని ద్వారా యేసు తాను మంచి గొఱ్ఱెలకాపరినని తెలియజేస్తున్నాడు. అవసరములో, ఆపదలో, ఆందోళనలోనున్న ఏ వ్యక్తియైనను యేసును సమీపించుటకు జంకరాదు. ఆయన మనందరి గొఱ్ఱెల కాపరి. 'మనలను పచ్చిక బయళ్ళలో విశ్రమింప జేస్తాడు' (కీర్తన 23). మన ఆకలి తీర్చుతాడు అవసరమైతే అద్భుతం చేసి మన అవసరాలలో ఆదుకుంటాడు. అయితే మనలో ఈ విశ్వాసం కొరవడుతుంది. అన్ని సమయములలో యేసు నందు విశ్వాసముంచాలి. ఎడారిలో పయనిస్తున్న ఇస్రాయేలీయులకు యావే ప్రభువు మన్నాను కురిపించి ఆకలి తీర్చాడు (నిర్గమ 16వ అధ్యాయం). అలాగనే, తనను చూడటానికి, తన బోధ వినటానికి వచ్చిన ప్రజల ఆకలిని యేసు అద్భుత విధమున తీర్చాడు. ఈనాడు కూడా ప్రభువు తన ప్రజల కోసం, అవసరమైతే అద్భుతాలు చేసి ఆకలిని, అవసరాలను తీరుస్తాడు. యెహెజ్కేలు ప్రవక్త ప్రవచించిన మంచి గొఱ్ఱెల కాపరి యేసే (యెహెజ్కేలు 34:11-31, యోహాను 10:1-16). భౌతికమైన ఆకలినేగాక, దివ్యసత్ప్రసాదం ద్వారా, తన శరీరక్తాల మనకు ఇచ్చి మన ఆత్మకు తానే భోజ్యమై వస్తున్నాడు.

**5.4 నీటిపై నడక 6:45-52**

యేసు జనసమూహమును మాత్రమేగాక, శిష్యులను కూడా పడవపై 'బెత్సయిదా'కు పంపివేసి, ఒంటరిగా ప్రార్థించుకొనుటకై పర్వత ప్రాంతమునకు వెళ్ళాడు. దీని ద్వారా యేసు జీవితంలో ప్రార్థన ఎంత ప్రాముఖ్యత వహించుచున్నదో తెలియజేస్తున్నాడు. దేవునితో సాన్నిధ్యమును, అనుబంధమును పెంచేదే ప్రార్థన. చాలా మంది సమయం లేదని ప్రార్థనను నిర్లక్ష్యం చేస్తుంటారు. కాని యేసు తండ్రితో ప్రార్థనలో గడపటానికి సమయమును, స్థలమును కనుగొనేవాడు.

**తరువాయి భాగం వచ్చే సంచికలో**

---

**"మీరు హృదయ పరివర్తన చెంది, దేవుని వైపు మరలిన యెడల, ఆయన మీ పాపములను తుడిచివేయును**

**(అ.కా. 3,19)**

# దేవుడు తన మౌనాన్ని ఛేదించిన సమయం (లూకా 1:5-25)

### గత సంచిక తరువాయి భాగం

జెకర్యా అవిశ్వాసానికి చాలా కారణాలు ఉన్నాయి.

1) చాలా కాలం నుండి ప్రార్థన చేస్తున్నప్పటికీ సమాధానం దొరకనందుకు ఇక ప్రార్థించడం వల్ల ప్రయోజనం లేదు అని జెకర్యా భావించవచ్చు. మానవుడు కోరుకున్నప్పుడే దేవుడు తన సమాధానాన్ని ఎప్పుడు ఇవ్వాలని, దేవుడు తన కార్యాన్ని జరిగించాలన్న మానుషికమైన వ్యగ్రత విశ్వాస జీవైతములో ఎప్పటికి ఒక ప్రతిసంధి.

2) విశ్వాసం అంటే నిరీక్షణతో ఎదురుచూడడం అన్న సత్యాన్ని జెకర్యా మరచిపోయాడు. నిరీక్షణ లేనప్పుడు విశ్వాసం చేజారిపోతుంది.

3) మానవ జ్ఞానాన్ని బట్టి వృద్ధులైన తాము ఇక పిల్లలను పొందలేమని జెకర్యా ఖచ్చితంగా భావించాడు. అమితమూన హేతుబద్ధీకరణ కొన్ని సార్లు విశ్వాసానికి ప్రతికూలంగా మారుతుంది.

4) పాత నిబంధనలో ఎన్నో అద్భుత జననాలు జరిగాయి. వాటన్నిటి గురించి యాజకుడైన అయిన జెకర్యాకు తెలిసి ఉండాలి మరియు ఆయన వాటిని ఖచ్చితంగా విశ్వసించాలి. పరిశుద్ధ గ్రంథం పట్ల అజ్ఞానం మరియు పరిశుద్ధ గ్రంథం దేవుని వాక్యమని నిశ్చయతతో అంగీకరించడానికి ఇష్టపడకపోవటం తరచుగా అవిశ్వాసానికి మూల కారణం.

జెకర్యా తాను నమ్మడానికి సాక్ష్యం చూస్తున్నాడు అన్నది దేవదూతకి చికాకు కలిగించింది. విశ్వాసం అనేది సాక్ష్యాధారాలను చూసి నమ్మడం కాదు. అవిశ్వాసం అంటే దేవుడు చెప్పినది ఎంత అసాధ్యం అనిపించినా నెరవేరుతుందని నమ్మడం. నమ్మడానికి సాక్ష్యాలు వెదుక్కునే ఆధునిక జనానికి ప్రతీక జెకర్యా. మనం అనుకున్న సమయంలో పనులు జరిగితే, ఉద్యోగం వస్తే, పెళ్ళి చేసుకుంటే, అనారోగ్యం నయమైతే నమ్మగలము అని చెప్పేవారు ఉన్నారు. విశ్వాసంలో సాక్ష్యాలకు మరియు హేతువుకు స్థానం లేదని కాదు కానీ సాక్ష్యాలకు మరియు హేతువుకు మంచి విశ్వాసాన్ని అర్థం చేసుకోవాలి అన్నది పరిశుద్ధ గ్రంథం మనకు నేర్పిస్తుంది.

**తరువాయి భాగం వచ్చే సంచికలో**

# శుభవచనం బైబిల్ క్విజ్

**హగ్గయి1-2; మలాకీ 1-4 అధ్యాయాలు**

పేరు ..........................ఇంటి పేరు......................విచారణ ............................

ఫోన్ నెంబర్................................

## I. క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి

1) తూర్పు నుండి పడమర వరకును వివిధ జాతి ప్రజలు నన్ను ................................................ .

2) దేవునికి ప్రీతిపాత్రమైన ......................................................... అపవిత్రము చేసిరి.

3) ఈ తావున నేను నా ప్రజలకు ..................................................... ఒసగుదును.

4) నా నిబంధనము ద్వారా నేను వారికి ................................., ........................... ప్రసాదించితిని.

5) అంతట ప్రభువు ................................................ ద్వారా ఈ సందేశమును చెప్పెను.

6) ...................................... గూర్చిన జ్ఞానమును బోధించుట ........................... బాధ్యత.

7) నేను ........................................... అతని సంతతిని ప్రేమించితిని.

8) నేను ............................................................ అసహ్యించు కొందును.

9) ఇదిగో నా ........................ సిద్ధము చేయుటకు నేను ముందుగా నా ...................... పంపుదును.

10) నా యెడల భయభక్తులు జూపు మీపై నా ........................................ సూర్యుని వలె ఉదయించి.

11) బాను కిరణము వలె మీకు ......................................... కొని వచ్చును.

12) నా ........................... శిథిలమై ఉండగా మీలో ప్రతివాడును తన ఇంటిని చక్క జేసికొనుచున్నాడు.

13) ఆ ................................ రోజుననే ప్రభువు హగ్గయి ద్వార మరియొక్క సందేశమును విన్పించెను.

14) ఇతరులను ................................................................ నుండి ప్రక్కకు త్రిప్పిరి.

15) అప్పుడు నేనే మీకీ ..................................................... ఇచ్చితినని మీరు గ్రహింతురు.

16) నేను మీతో చేసుకొనిన నిబంధనమును మీరు ............................................... చేసితిరి.

17) వారు సర్వశక్తి మంతుడైన ....................... కానుకలు అర్పించు వారి బృందమున చేరకుందురు గాక.

18) మీరు నా ....................................... వతురేని నేనును ..................................వత్తును.

19) మీరు మీ ...................................... పాలును సంపూర్తిగా దేవాలయమునకు కొనిరండు.

20) ప్రభువునకు భయపడి అతనిని గౌరవముతో చూచు వారి పేర్లు అతని సన్నిధిలోనే .......................... గ్రంథమున వ్రాయబడెను.

21) మీరు ........................... పై ........................... ఆహారమును అర్పించుట ద్వారా నన్ను చిన్న చూపు చూచుచున్నారు.

22) కావున ఇప్పుడు మీకు .......................... నుందును. కనుక మీరు ....................... పడవలదు.

23) నేను ...................................................... చెప్పుటకు గాను మీ చెంతకు వత్తును.

24) మీరు మీ భార్యల పట్ల ............................................ ప్రవర్తించుటను నేను సహింపజాలను.

25) వారు ........................................................... గాని ఆధర్మమును బోధింపలేదు.

**శుభవచనం బైబిల్ క్విజ్ జవాబు పత్రాన్ని విచారణ గురువుల ద్వారా గానీ, పోస్టు రూపంలో గానీ** మార్చి నెల 20వ **తేదీలోపు మాకు పంపించాలి.**

**వచ్చే నెల పాఠ్యాంశం: 1 మక్కబీయులు గ్రంథము 1-8 అధ్యాయాలు**

# ఇంద్రధనుస్సు

యేసు సమరీయ స్త్రీతో "నీవు దేవుని వరమును గ్రహించి ఉన్న యెడల, త్రాగుటకు నీరు ఇమ్ము' అని అడుగుచున్నది ఎవరు అని తెలిసికొని ఉన్న యెడల, నీవే ఆయనను అడిగి ఉండెడి దానవు. అపుడు ఆయన నీకు జీవ జలమును ఇచ్చి ఉండెడివాడు" అని సమాధాన మిచ్చెను (యోహాను 4,10). యేసు మరియు సమరియ స్త్రీ సంభాషణను తెలిపే ఈ చిత్రాన్ని రంగులమయం చేద్దాం.



**పేరు:.................................వయస్సు.......తరగతి.......స్థలం...................**

**సూచన :**

1. కేవలం 15 సం॥ల లోపు పిల్లలే ఈ పోటీలో పాల్గొనాలి.
2. రంగులు నింపిన చిత్రాన్ని మీ విచారణ గురువుల ద్వారా గానీ, పోస్టు రూపంలోగానీ మార్చి నెల 20 తేదీలోపు మాకు పంపించాలి.



# "పిల్లలూ! యేసయ్య మిమ్ములను పిలుస్తున్నాడు"

**ప్రియమైన చిన్ని బిడ్డలారా!**

తపస్సు కాలం ప్రారంభమైంది. తపస్సు కాలంలో మనం అవలంబించాల్సిన మూడు అంశాలు– ప్రార్థన, ప్రాయశ్చిత్తం, త్యాగం చేస్తూ ఉదారముగా దానధర్మములు చేయటం. మరి మనం ఏం చేద్దాం? ఎలా చేద్దాం?

**1. బాల యేసులాగా మనం ప్రార్థిద్దాం**

పన్నెండేళ్ళ బాలయేసు పండుగకై వెళ్ళి దేవాలయంలో పండితులతో దైవవాక్యాన్ని చర్చిస్తూ అక్కడే ఉండి పోయారు. అలాగే మనమూ బైబిలు వాక్యాలు చదవాలి, చర్చించాలి, నేర్చుకోవాలి. ప్రార్థనకు రోజూ కొంచెం సమయమైనా కేటాయించాలి. సిలువ మార్గం ప్రార్థనలో భక్తితో పాల్గొనాలి. సాధ్యమైతే ప్రతిరోజూ దివ్యపూజబలిలో పాల్గొందాం.


**2. యేసు ప్రభు నేర్పించినట్లు ఇతరులకు సాయం చేద్దాం**

చిన్నప్పటి నుండి చిన్న చిన్న త్యాగాలు చేయటం అలవాటు చేసుకోవాలి. మనం ఆడుకునే సమయాన్నీ, టీవి చూసే సమయాన్ని తగ్గించి, మన గ్రామంలో ఉన్న వృద్ధులు, చదువుకోవటానికి కష్టపడే వాళ్ళకు, ఇతరులకు సహాయ పడటానికి ఆ సమయాన్ని ఉపయోగిద్దాం.

**3. ఉదారంగా పేదలకు దానం చేయటం.**

రోజూ తల్లిదండ్రులు చిరుతిళ్ళు కొనుక్కోవటానికి ఇచ్చే డబ్బుల నుండి మీ ఖర్చు సగం చేసుకొని సగం పేద పిల్లలకు సహాయం చేయాలి. ఈ 50 రోజులు మీ సరదాలు, ఇష్టాలకు ఖర్చు తగ్గించి వాటితో పేద పిల్లలకు పుస్తకాలు కాని, మంచి డ్రస్సు కాని, నిరుపేదలైన వృద్ధులకు చెప్పులు, దుప్పట్లు కాని కొనివ్వాలి. మదర్ థెరిస్సా గారన్నట్లుగా "ప్రార్థించే పెదవుల కన్న సహాయం చేసే చేతులు మిన్న" అని మనం గ్రహించాలి. ఎవరు పట్టించుకోని వారి దగ్గరికి వెళ్ళి ప్రేమతో మాట్లాడటం, వారి ఇంటిని శుభ్రం చేయటంలాంటి మంచి పనులు చేద్దాం.

**మన కోసం ప్రాణత్యాగం చేసిన యేసయ్య చిన్నారులుగా ఎదుగుదాం.**
**యేసయ్య ప్రేమతో మంచి తనాన్ని ఈ లోకంలో పెంచుదాం.! పంచుదాం.!**



# తపస్సు కాలం "కోల్పోయిన సత్‌సంబంధాలను సరిదిద్దుకునే కాలం"

ఆత్మయొక్క వసంతకాలమైన తపస్సు కాలములో మనం ఉన్నాము. ''మానవుడు లోమంతటిని సంపాదించి తన ఆత్మను కోల్పోయిన వానికి ప్రయోజనమేమి" (మార్కు 8,36). అనే వాక్యమును ధ్యానించి మన ఆత్మను నిత్య జీవముకై పోషించే రోజులు ఇవి. నిత్యజీవం అనే గమ్యముతో చేరుటకు మనం చేసే ప్రమాణములో, మన విచ్ఛిన్నమైన పగిలిన సంబంధాలు అడ్డుగోడగా నిలుస్తున్నాయి. పాపం అనేది మనకు దేవునికి మధ్య మనకు మన పొరుగువానికి మధ్య మనకు మనతోనే ఉన్న మంచి సంబంధాన్ని విచ్చినం చేస్తుంది. విచ్ఛిన్నమైన ఈ సంబంధాలను సరిదిద్దుటకు దేవుడిచ్చిన గొప్ప అవకాశమే ఈ తపస్సు కాలం.

ప్రతి పాపము ఒక్క వ్యక్తిని దేవునితో ఉన్న సుసంభందాన్ని పగలకొట్టి లోకాశలవైపు నడిపిస్తుంది. దేవునికి దూరమైనవారు సైతానుకు దగ్గరవుతారు. పాపపు సుడిలో పడి దేవునికి కడుదూరంగ వెళ్ళిన మానవులను మరల దేవుని వైపు మలచుటకు దేవుని కుమారుడు మనుష్యవతారమెత్తెను. ఆ కుమారుని మూలముగా మనకు స్వేచ్ఛ లభించినది. మన పాపములు క్షమింపబడినవి మనం దేవునితో ఉన్న సుసంబంధాలను మరల పొందాము
(1 కొలొస్సీ 1,14).

''ఈమె నా వంటిదైనది ఈమే నా ఎముకలలో ఎముక, నా దేహముతో దేహము" (ఆది 2,23) అని ఏవను గూర్చి గొప్పగా చెప్పుకొనిన

ఆదాము, పాపం చేయడంతో "నాకు తోడుగా నీవు ఇచ్చిన ఈ స్త్రీయే ఆ చెట్టు పండ్లు కొన్ని నాకు ఇవ్వగా నేను తింటిని అని చెప్పి ఆమెపై నిందను మోపి వారి మధ్యలో ఉన్న సత్‌సంబంధమును పగలుకొడుతున్నారు. పాపము యొక్క ప్రభావం కుటుంబ సభ్యుల మధ్య సమాజములో కలిసి బ్రతుకుతున్న వారి మధ్య మిత్రుల మధ్య ఇరుగు పొరుగు వారి మధ్య ఉన్న సంబంధములో చూసిస్తుంది. పాపం అనేది వ్యక్తుల మధ్య ఉన్న సుసంబంధమును పగలగొట్టి వారి మధ్య దూరాన్ని పంచుతుంది.

"ప్రభూ! ఇప్పుడు నీవు నా ప్రాణమును తీసికొనుము. నేను బ్రతికియుండుట కంటే చచ్చుటయే మేలు" (యోనా 4,3). దేవుని మాటకు వ్యతిరేకముగా వర్తించి పాపము చేసిన యోనయొక్క మాటలు ఇవి. పాపము చేత తనకు తన తోటి సత్‌సంబంధమును కోల్పోవడంతో అతను తనను తాను అస్యహించుకున్నాడు.

ప్రియమైన యవ్వనస్తులారా! పాపం అనేది ఏ విధంగా మనకు దేవుని మధ్య మనకు పొరుగు వాని మధ్య మనకు మనతోనే ఉన్న సత్‌సంబంధమును పగలుకొడుతుందని మనం చూసాము. మానవతార మెత్తిన యేసు ప్రభువు ముప్పై మూడు సంవత్సరాలు ఈ లోకంలో జీవించి సత్‌సంబంధమును కొల్పోకుండా ఆ విధంగా జీవించాలని మనల్ని నేర్పించారు. ఆయన నేర్పిన సత్యాలను పరిశుద్ధ గ్రంథంలో మనం కనుగొంటాము. తండ్రి చిత్తమునకు తలను వంచి తండ్రి దేవుని సానిధ్యమును అనుభవించి తన పొరుగు వానిపై కనికరము చూపి వారిని వారున్న స్థాయిలో అర్థం చేసుకొని సత్‌సంబంధమును ఆయన కాపాడుకున్నారు. ఈ తపస్సుకాలంలో యేసునాథుని సిలువను వెంబడించి కోల్పోయిన సత్‌సంబంధాలను సరిదిద్దుకొని నిత్యజీవం అనే గమ్యంవైపు మనం చేస్తున్న ప్రమాణాన్ని మనం కొనసాగించుదాం!


## శుభవచనం బైబిల్ క్విజ్‌లో పాల్గొనే వారందరికి శుభవార్త

2022 బైబిల్ క్విజ్ సిరీస్‌ను మనం పూర్తి చేసుకున్నాము. ఇక ఫిబ్రవరి నెల నుండి క్రొత్త సిరీస్‌ను ప్రారంభిస్తున్నాము.


1. ప్రతి నెల అన్ని సరియైన జవాబులు వ్రాసి పంపిన వారి నుండి నెల చివరిలో లాటరీ తీసి దానిలో విజేతలకు బహుమతులు ఇవ్వబడుతాయి.
2. ప్రతి నెల క్రమం తప్పకుండా అన్ని సరియైన జవాబులు వ్రాసి పంపిన వారి పేరు మరియు మార్కులు వ్రాసి ఉంచుతాము. ఇలా అన్ని నెలలు క్రమం తప్పకుండా అన్ని సరియైన జవాబులు వ్రాసి పంపిన వారి నుండి సంవత్సరం చివరిలో లాటరీ తీసి దానిలో విజేతలకు బహుమతులు ఇవ్వబడుతాయి. మొదటి బహుమతి రూ॥ 10,000/–లు, రెండవ బహుమతి రూ॥ 8,000/–లు, మూడవ బహుమతి రూ. 6,000/– సంవత్సరములోని అన్ని పరీక్షలలో పాల్గొన్నవారికి ప్రోత్సహక బహుమతులు ఇవ్వబడుతాయి.

**మీరు ఈ గొప్ప అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాము.**

# బైబిల్ దృశ్యమాలిక


యెహోవా సన్నిధి నుండి గాలి వీచినది.
ఆ గాలికి పిట్టలు కొట్టుకొని వచ్చాయి!!
అదిగో!
అటు చూడు, సైన్యం !!
??
అమె లేకియులు
భయంకర యోధులు
???
ఇంతటితో
మనము
ఐపోయినట్టే
భయపడకండి
యెహోవా మనలను
విడనాడబోడు
జోషువా, మనకువున్న
ఆయుధాలతో మనంపోరాడదాం.
మనుషులను తయారుగావుంచు
నేను కొండ మీదికి వెళ్లి
ప్రార్థన చేస్తుంటాను.


మోషే! చేతులు చాచి ఉన్నంతవరకు ఇశ్రాయేలీయులదే
పైచెయ్యి. మోషే చేతులు దించగా శత్రువులు గెలుస్తు
ఉన్నారు. అందువల్ల .....
!!


సూర్యుడు అస్తమించేలోగా ఇశ్రాయేలీయులు
జయించారు. వాళ్ల కృతజ్ఞతా బలులు
దేవునికి అర్పించారు.
ప్రభువైన ఇశ్రాయేలు దేవా!
మమ్ము బానిసత్వం నుంచి
విడిపించినావు. ఆమె లేకీయుల
నుండి మమ్ము రక్షించావు.
మీకు వందనములు.

# శుభవచనం బైబిల్ క్విజ్ జవాబులు

**జెకర్యా 1-14 అధ్యాయాలు**

1). బంగారముతో (4,2)

2). యెరూషలేమున (12,8)

3). దేవాలయ (6,15)

4). పూజించి (10,12)

5). దుష్కార్యములు, పాపపు (1,4)

6). సెరుబ్బా బెలునకు (4,7)

7). ప్రజలగుదురు (8,8)

8). హృదయములను (7,12)

9). యెరూషలేము (1,14)

10). అనుగ్రహము, ఐక్యము (11,7)

11). ప్రభువు (14,9)

12). దీవెనలు (8,21)

13). వసంత (10,1)

14). కుంపటిలో (13,9)

15). యెరూషలేమునకు (8,20)

16). స్వీయదేశమునకు (10,6)

17). మందకు (11,16)

18). తోడుగా (8,23)

19). నాలుగు (6,1)

20). కన్నులెత్తి (5,1)

21). పొడవును, వెడల్పును (2,2)

22). యోషువ (3,1)

23). యెరూషలేమునకు (1,16)

24). ప్రభువు (2,11)

25). దయతోను, జాలితోను (7,90)

**వచ్చే నెల పాఠ్యాంశం: 1 మక్కబీయులు గ్రంథము 1-8 అధ్యాయాలు**

# శుభాకాంక్షలు అందించండి



**జన్మదినం, వివాహము, వివాహ వార్షికోత్సవ, విచారణ పండుగలను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేయాలనుకునేవారికి ఇదొక సదావకాశం. మీరు మీ ఫోటోను, ప్రచురించవలసిన వార్తను పంపించినట్లయితే మేము మీ తరుపున ఈ మాసపత్రికలో శుభాకాంక్షలు ప్రచురిస్తాము.**

బ్లాక్ & వైట్ ఫుల్ పేజీ రూ. 1000/–

బ్లాక్ & వైట్ ఆఫ్ పేజీ రూ. 500/–

బ్లాక్ & వైట్ క్వాటర్ పేజీ రూ. 250/–

ఈ సదావకాశమును వినియోగించుకొని మీ కుటుంబ సభ్యులకు, బంధు మిత్రులకు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు తెలియజేయండి.

**వివరాలకు సంప్రదించండి**

9440874028

**రచయితలారా, గమనించండి ! వెంటనే రచనలు పంపండి!**

ఆధ్యాత్మిక స్ఫూర్తినిచ్చే రచనలు, కథానికలు, కవితలు, పిల్లల కథలు, మన విశ్వాసం గురించిన వివిధ అంశాలపై సామాజిక స్ఫూర్తినిచ్చే రచనలు వెంటనే పంపండి. **మీ రచనలు ప్రతినెల 12వ తేదిలోగా చేరాలి.** అలస్యంగా వచ్చే రచనలు పరిశీలింపబడవు.

**వివరాలకు సంప్రదించండి**

9398764408

**ఈ పత్రికను పొందాలనుకునే వారు మీ వివరాలు, అడ్రస్ మాకు పంపించండి**

**వార్షిక చందా 120 రూ॥లు**

**మా అడ్రస్**

**జీవస్వరం**

బిషప్స్ హౌస్, మంచిర్యాల – 504 208

మంచిర్యాల జిల్లా, తెలంగాణ

Cell : 9398764408, e-mail : jeevaswarammagazineadb@gmail.com